# యామాపూర్ నూతన సర్పంచ్ ని సన్మానించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ నూతన సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్ నాయకులు కనుక నగేష్ ను సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు శాలువాతో సన్మానించారు ప్రభుత్వం ద్వారా యామాపూర్ గ్రామానికి అధిక నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని జువ్వాడి కృష్ణారావు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎల్లేటి వెంకటరెడ్డి శంకర్ రెడ్డి ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తెలుగోడికి అమెరికాలో అపూర్వమైన గౌరవం

హైదరాబాద్, డిసెంబర్, 8(వుదయం ప్రతినిధి)మిచిగన్ రిపబ్లికన్ పార్టీ కో–చైర్‌గా తెలుగు వాడు అందునా తెలంగాణ ప్రాంతానికి చెందిన సన్నీరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. సన్నీరెడ్డి ఎన్నికను ప్రవాస భారతీయులు స్వాగతించారు. ఈ ఎన్నిక ద్వారా ఆయన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టీమ్ లో ఒకరిగా నిలిచారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా షాద్ నగర్ కు చెందిన సన్నీరెడ్డి, నాయకత్వ పటిమ, నిజాయితీ, ప్రజాసేవను గుర్తించిన రిపబ్లికన్ పార్టీ కో చైర్ గా ఎన్నుకొంది. అమెరికాలోని 50 రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరిని కోచైర్ గా ఎన్నుకుంటారు. వీరంతా అధ్యక్షుడికి ఆయా రాష్ట్రం నుంచి తగిన సూచనలు, సలహాలు ఇస్తూ ఉంటారు. అగ్రరాజ్యంలో పార్టీ కో చైర్ గా నిలిచిన ఏకైక తెలుగు వ్యక్తిగా సన్నిరెడ్డి నిలిచారు. మిచిగన్ రాష్ట్రానికి చెందిన ఎన్ఆర్ఐ సన్నీ రెడ్డి వెయిన్ స్టేట్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ మెంబర్ గా కూడా ఎన్నికయ్యారు. ఈ మధ్యనేఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో తలలు పండిన అందరినీ వెనక్కి తోసి రిపబ్లికన్ పార్టీ తరపున మంచి మెజారిటీతో సన్నీ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించారు. 1994లో ఆయన వెయిన్ స్టేట్ యూనివర్సిటీ నుంచి కెమికల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన ఆయన చివరకు అదే వర్సిటీలో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ మెంబర్ ఎన్నికైన మొదటి వ్యక్తిగా నిలిచారు. అనేక సంవత్సరాలుగా మిచిగన్ రాష్ట్రంలోని విద్య,ఆర్థిక, సామాజిక రంగాల అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలు తనను ఈ స్థాయికి తీసుకు వచ్చాయంటారు సన్నీరెడ్డి.. కాలేజ్ ట్యూషన్ కాస్ట్స్ తగ్గించి విద్యను అందరికీ అందుబాటులోకి తేవడం,విద్యను రాజకీయాలకు అతీతంగా ఉంచడం, ఆలుమినితో కెరీర్ గైడెన్స్ సేవలను విద్యార్థులకు అందించేలా చేయడం వంటి విషయాలను వివరించి మిచిగన్ ఓటర్లను ఆయన ఆకట్టుకున్నారు. సన్నీరెడ్డికి అమెరికా తెలుగు సంఘంతో మంచి సంబంధాలున్నాయి. ప్రస్తుతం బోర్డ్ ఆఫ్ ట్రస్టీగా



ఆటాకి సేవలందిస్తున్నారు. 2017 లో హూస్టన్, 2021 లో కెంటకీ, 2024 లో ఫ్లోరిడా హరికేన్ల సమయంలో అమెరికన్ రెడ్ క్రాస్ సొసైటీతో పని చేయడమే కాకుండా కావాల్సిన ఫండ్స్ రైజ్ చేశారు. ఆయనకు ట్రంప్ బృందంలో చోటు లభించడం అమెరికాలోని తెలుగువారికే కాకుండా ఇండియన్ కమ్యూనిటీ సైతం గర్వించదగిన విషయమని పలువురు ఎన్నారైలు అభిప్రాయపడ్డారు.

# మ్యాపూర్ తండా ఎన్నికల ప్రచారంలో జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ తండాలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఇట్టి ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేశారు ఈ సందర్భంగా తిమ్మాపూర్ తండా సర్పంచ్ గా గూగ్లవత్ నవ్య మహిపాల్ ని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు గూగ్లవత్ నవ్య మహిపాల్ ని గెలిపిస్తే తండా అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్ఐటి వెంకటరెడ్డి యామాపూర్ నూతన సర్పంచ్ కనుక నగేష్ శంకర్ మాజీ సర్పంచ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

## జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హైమావతి

సిద్ధిపేట, 08 డిసెంబర్ (వుదయం ప్రతినిధి) జిల్లాలో ఎన్నికల నియమా నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హైమావతి పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఓటింగ్ ఈనెల 11వ తేదీన ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించనున్నందున ఎన్నికల నిబంధనల మేరకు మొదటి విడత ఎన్నికలు జరగనున్న గజ్వేల్, మర్కుక్, ములుగు, జగదేవపూర్, వర్గల్, రాయపోల్, దౌలతాబాద్ మండలాలలోని గ్రామాలలో ఈనెల 9వ తేదీన సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే ఎన్నికల ప్రచారానికి అనుమతి ఉన్నదని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే.హైమావతి ఆదివారంఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత మండలాల పరిధిలోని గ్రామాలలో ఈనెల 9వ తేదీన సాయంత్రం 5:00 గంటల తర్వాత ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎన్నికల నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే ఎన్నికల నిబంధనల మేరకు మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న జిల్లాలోని 7 మండలాల గ్రామాల పరిధిలోగల మద్యం దుకాణాలను కూడా 9వ తేదీ సాయంత్రం 5:00



గంటల నుండి 11వ తేదీన ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయ్య వరకు మూసివేయాలని ఆదేశించారు.

# మల్లన్న స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు




కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండలం వేముల కుర్తి గ్రామంలో సోమవారం మల్లన్న జాతర నిర్వహించారు ఇట్టి మల్లన్న జాతర కార్యక్రమంలో పాల్గొని మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అన్న ప్రసాద వితరణ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మల్లన్న స్వామి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిచి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు జువ్వాడి కృష్ణారావు తోపాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు లింబాద్రి రామానుజం వెంకటాద్రి రమేష్ వెంకట్ రెడ్డి కనుక నగేష్ శంకర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ఎన్నికల మైక్రో అబ్జర్వర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

## జిల్లా ఎన్నికల అధికారి హైమావతి

సిద్దిపేట, 8 డిసెంబర్ (వుదయం ప్రతినిధి) సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే హైమావతి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల మైక్రో అబ్జర్వర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాస్టర్ ట్రేని అయోధ్య రెడ్డి ఎన్నికల మైక్రోఅబ్జర్వర్లకు వారు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నిర్వహించవలసిన విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్నికల నిబంధన మేరకు జరిగే ఎన్నికల సరళిని సునిచితంగా పరిశీలించి అవసరమైన రిపోర్టులను ఎప్పటికప్పుడు ఎన్నికల పరిశీలకులకు అందించాల్సిన బాధ్యత మీపైన ఉంటుందని తెలిపారు. మీకు కేటాయించిన పోలింగ్ లొకేషన్లలో పోలింగ్ కేంద్రాలలో మాక్ పోలింగ్ ను




మొదలుకొని పోలింగ్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటుచేసిన వసతులు, పోలింగ్ సమయం, ఓట్ల లెక్కింపు పూర్తి అవడం వరకు పూర్తిగా పరిశీలిస్తూ రిపోర్ట్ అందించాలని అన్నారు. 3 విడతలో జరిగే పోలింగ్ లో పోలింగ్ కు ముందు రోజే ఆ మండలంలో రిపోర్ట్ చెయ్యాలని తెలిపారు. మీ డ్యూటీ చాలా కీలకమైన, మీరు కండ్లతో మాత్రమే విధులు నిర్వహించాలని తెలిపారు. ఎలక్షన్ ప్రక్రియ గూర్చి పూర్తి ండాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎల్డిఎం హరిబాబు మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గాయపడిన అర్జున్ ను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 44వ వార్డు నాయకులు కొండేరి దాసు తండ్రి అర్జున్ ప్రమాదవశాత్తు గాయపడి జగిత్యాలలో ప్రైవేట్ ఆసుపత్రి చికిత్స పొందుతూ ఉండగా వారిని సోమవారం ఆసుపత్రిలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ పరామర్శలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ చైర్మన్ గోలి శ్రీనివాస్ దాసరి ప్రవీణ్ భోగ అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం.

## అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అశోక్, విజయ్ కుమార్.

## కోశాధికారిగా విద్యాసాగర్ రావు.

పెద్దపల్లి డిసెంబర్ 08(వుదయం ప్రతినిధి) పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవరాగాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ లో సభ్యులు పూర్తి ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు సీనియర్ జర్నలిస్టు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ప్రధాన ఎన్నికల అధికారిగా వ్యవహరించగాప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులు చింతకింది చంద్రమొగిలి, ముఖ్య అతిథి వడ్డేపల్లి రవీందర్ సమక్షంలో క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదారులుగా ముస్త్యాల రవి కిషోర్, బుర్ర సంపత్ కుమార్, చింతకింది చంద్రమొగిలి, వడ్డేపల్లి రవీందర్, అధ్యక్షులుగా నారయణదాస్ అశోక్, ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ కుమార్, కోశాధికారి వీరమల్ల విద్యాసాగర్ రావు, ఉపాధ్యక్షులుగా ఆకుల రమేష్, కొండ లింగమూర్తి యాదవ్, ఈదునూరి జయపాల్, సహాయ కార్యదర్శులుగా నాగులమల్యాల శివ కోటయ్యచారి, కొమిరిశెట్టి శ్రీనివాస్, మోదుంపల్లి సాగర్, కార్యవర్గ సభ్యులుగా అడిచెర్ల రమేష్, ముత్యాల కృష్ణమూర్తి, కొలిపాక కృష్ణ, తిరుమల సురేష్, సయ్యద్ నసీర్, సుంక మహేష్ ఏకగ్రవంగా ఎన్నికైనట్లుఎన్నికల అధికారి బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష,



కార్యదర్శులు నారాయణదాసు అశోక్, పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ క్లబ్‌లోని సభ్యులందరి సహాయ సహకారాలతో కార్యకలాపాలను నిర్వహిస్తూ, క్లబ్‌ను బలోపేతం చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఆరోగ్య బీమా వంటి హక్కుల సాధన కోసం క్లబ్ తరపున పోరాటంలో ముందుంటామని హామీ రోజుల్లోనే కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రెస్ క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఇట్టి ప్రచారానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక నాయకులు చెక్కపల్లి కిషన్ గౌడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ఆయన ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఎంత మెజార్టీతో గెలిపిస్తే అంత నిధులు మంజూరు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తామన్నారు ఇట్టి ఎన్నికల ప్రచారంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గ్రామ ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# చికిత్స పొందుతూ బాలుడి మృతి



ధర్మారం,డిసెంబర్ 8 (వుదయం విలేఖరి): ప్రమాదవశాత్తు మరుగుతున్న సాంబార్ పాత్రలో పడి చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మల్లాపూర్ గురుకుల పాఠశాలలో చోటుచేసుకుంది. ధర్మారం ఎస్సై ప్రవీణ్ కుమార్ కథనం మేరకు, ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల కళాశాలలో కోటపల్లి గ్రామానికి చెందిన మొగిలి సుధాకర్, వంట మనిషిగా పనిచేస్తున్నాడు, ఈ క్రమంలో రోజు వారిలాగే ఆదివారం సాయంత్రం వంట చేస్తున్న సమయంలో అతని కుమారుడు మోక్షిత్ (4) ఆడుకుంటూ వెళ్లి వంట గదిలో ఉన్న వేడి సాంబార్ గిన్నెలో ప్రమాదవశాత్తు పడగా గమనించిన తండ్రి మధుకర్ హుటాహుటిన కరీంనగర్ ఆసుపత్రికి, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆసుపత్రి వరంగల్ కి తరలించి చికిత్స అందించగా శుక్రవారం చికిత్స పొందుతూ బాలుడు మోక్షిత్ మృతి చెందాడని బాలుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బీసీ ఆత్మగౌరవ దీక్షను విజయవంతం చేయాలి...

**: కాసాని వీరేష్ ముదిరాజ్**



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8,(వుదయం ప్రతినిధి),తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం చేస్తామని కాసాని వీరేష్ ముదిరాజ్ తెలిపారు. ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ ఆధ్వర్యంలో 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం డిసెంబర్ 9 నుంచి10వరకు న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే విద్యార్థి ఆత్మగౌరవ దీక్ష పోస్టర్లను కాసాని వీరేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని, ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి జేఏసీ చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని ప్రతి బీసీ బిడ్డ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఓయు జేఏసీ ఆధ్వర్యంలో విద్యార్థి ఆత్మగౌరవ దీక్ష చేపట్టడం అభినందనీయమని, ఇటువంటి దీక్షలు మరెన్నో చేపట్టి 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకు నిష్క్రమించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయు జేఏసి నాయకులు, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# జన్నారం పీ హెచ్ సీ ని సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ



జన్నారం, డిసెంబర్ 8(వుదయం విలేఖరి) జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంచిర్యాల డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎన్.అనిత సందర్శించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆయా గ్రామ లలోని ఎన్నికల కేంద్రాలలో నిర్వహించే వైద్య శిబిరాలపై సోమవారం రోజున వైద్య సిబ్బంది, ఆశ వర్కర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉదయం 6 గంటల వరకే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్స్,మందులను దగ్గర ఉంచుకోవాలని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున స్థానిక నాయకులతో కలవరాదని ఇబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఉమాశ్రీ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డిపిఓ ప్రశాంతి, హెల్త్ అసిస్టెంట్లు కమలాకర్, పోచయ్య, వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, సిహెచ్ లక్ష్మణస్వామి, ఆశా కార్యకర్తలు, సిబ్బంది ఉన్నారు.

# ఇప్పటి వరకు ఒక లెక్క ఇప్పటి నుంచి మరో లెక్క

- ◆ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాల్లో అభ్యర్థులు
- ◆ నేటి సాయంత్రం 5 గంటలకు ముగియనున్న మొదటి విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం




లక్షెటిపేట, డిసెంబర్ 8 (వుదయం ప్రతినిధి): పల్లె పోరు సమరం కీలక దశకు చేరింది. సర్పంచ్, వార్డ్ సభ్యులు అభ్యర్థులు గడియారంతో పోటీపడి ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకోవడానికి చేసిన ప్రయత్నాలు ఫలించే సమయం ఆసన్నమైంది. అయితే మంచిర్యాల నియోజవర్గం లోని హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల్లో ఈనెల 11 వ తేదీన తొలి విడత పంచాయతీ ఎన్నికలు జరగనుండడంతో అభ్యర్థుల మధ్య ప్రచార జోరు పెరిగింది. 'ఇప్పటి వరకు ఒక లెక్క – ఇప్పటి నుంచి మరో లెక్క' అన్నట్టు అభ్యర్థులు స్పెషల్ మూటలు విప్పుతున్నారు. పంచాయతీ ఎన్నికల బరిలో దిగిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ప్రచారం చేయడానికి అనుగుణంగా ప్రింటింగ్ ప్రెస్లలో కరపత్రాలను ముద్రించేటందుకు రూ.వేలల్లో ఖర్చు చేశారు. దాని తర్వాత పల్లెల్లో ప్రచారాన్ని మొదలుపెట్టారు. పంచాయతీ ఎన్నికల ప్రచారం నేటి సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది. తర్వాత ప్రచారం చేయడానికి అవకాశం ఉండదు. దీంతో అభ్యర్థులు కొన్నిచోట్ల ఓటర్లకు ఓటుకు ఆఫర్ ఇస్తున్నారు. మరికొన్నిచోట్ల ఓటుకు ఇంత ఆఫర్ ఇవ్వాలంటూ కొందరు డిమాండ్ చేస్తున్నారు. మరికొందరు మనకు ఓటు హక్కును రాజ్యాంగం ఆయుధంగా కల్పించింది. ఓటుతోనే పోరాడుదామని ఆఫర్లు, గిఫ్టర్లు అవసరం లేదంటూ స్వతంత్రంగా ఓటు హక్కును వినియోగిస్తామంటూ' అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

# 10వ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**ఎస్సీ సంక్షేమ అధికారి సునిత**



గద్వాల డిసెంబర్ 08 (వు దయం ప్రతినిధి)10వ తరగతి విద్యార్థులు ప్రతి ఒక్కరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సుషిత అధికారులను ఆదేశించారు. సోమవారం గద్వాల పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహాన్ని జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అందుతున్న భోజనం, వంటగది పరిస్థితులు, బాత్‌రూమ్‌లు, వసతి గృహ పరిసరాల శుభ్రతను పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల మెడికల్ క్యాంప్ నిర్వహించి, విద్యార్థినులకు అవసరమైన మందులు అందించాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి, హాస్టల్ వసతులు మరియు విద్యార్థినుల చదువు పరిస్థితుల గురించి వారికి తెలియజేయాలని ఆదేశించారు. విద్యార్థినులు చదువు మధ్యలో మానుకుని ఊరికి వెళ్లకుండా చూడటం వసతి గృహ అధికారుల బాధ్యత అని చెప్పారు. 10వ తరగతి విద్యార్థినుల చదువు గురించి కూడా వివరంగా తెలుసుకున్నారు. ట్యూటర్లు బోధిస్తున్న విధానం, విద్యార్థినుల ప్రగతి గురించి ఆరా తీసి, ఈ విద్యా సంవత్సరంలో అందరూ ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అనంతరం రికార్డులు మరియు వసతి గృహ గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**మంచిర్యాల డీసీపీ భాస్కర్**




పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్

లక్షెట్టిపేట, డిసెంబర్ 8 (వుదయం ప్రతినిధి): ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ సూచించారు. సోమవారం లక్షెట్టిపేట మండలంలోని జెండావెంకటపూర్ గ్రామ పోలింగ్ కేంద్రాన్ని డీసీపీ భాస్కర్ ఏసీపీ ఆర్. ప్రకాష్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. . ఎలాంటి ఒత్తిడులు, బెదిరింపులు లేకుండా మీకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని డీసీపీ ప్రజలను ప్రోత్సహించారు. శాంతియుత వాతావరణం లో పారదర్శక ఎన్నికల కోసం తగిన బందోబస్తు చర్యలు చేపట్టాలని డీసీపీ పోలీసు అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ, భద్రత, సరైన బారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందేది ఓటు హక్కుతోనే అందరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అధికారుల, పోలీసుల, ప్రజల సహకారంతో ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఆర్. ప్రకాష్, లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, ఎస్సై గోపతి సురేష్, ఎఎస్సై అన్వర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై శిక్షణ



లక్షెట్టిపేట, డిసెంబర్ 8 (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఈ నెల 6వ తేదీన జరిగిన శిక్షణ కార్యక్రమంలో హాజరవ్వని ఎన్నికల అధికారులకు సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. అధికారులు మాట్లాడుతూ.. ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు తమ ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల విధులకు ఈనెల 10న ఉదయం పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. 11వ తేదీన పోలింగ్ ముగిసిన తర్వాత అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, సూపరింటెండెంట్ దేవేందర్ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# మరోసారి అవకాశం ఇవ్వండి... మరింత అభివృద్ధి చేస్తా...

**పోనకల్ సర్పంచ్ అభ్యర్థి జక్కు సుష్మ భూమేష్**



ఉంగరం గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి జక్కు సుష్మ – భూమేష్

జన్నారం, డిసెంబర్ 8(వుదయం విలేకరి) గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు మరొక అవకాశం ఇవ్వాలని పోనకల్ సర్పంచ్ అభ్యర్థి జక్కు సుష్మ- భూమేష్ దంపతులు కోరారు. పోనకల్ మేజర్ గ్రామపంచాయతీని ఈసారి జనరల్ మహిళ కు కేటాయించడంతో ఆ అవకాశం తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ సతీమణి సుష్మ కు దక్కడంతో సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచారు. తన భర్త తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ గత ఐదు సంవత్సరాలు పొనకల్ సర్పంచిగా పనిచేశారని అన్నారు. ఈ క్రమంలో గ్రామంలో ప్రతి వార్డుపై తమకు పట్టు ఉందని వాడవాడకు సిసి రోడ్ల నిర్మాణం, మురుగు నీటి కాలువల పునర్నిర్మాణం చేపట్టామని గుర్తు చేశారు. గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు కూడా చేసామని పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు కుటుంబ పెద్దగా నిలిచామని, ప్రజల మన్నలను కూడా పొందామని వారు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం రోజున వారు పోనకల్ పట్టణంలోని వాడవాడలా తిరుగుతూ తనకు మరొకసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామంటూ ప్రచారం నిర్వహించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులుగా తాము బరిలో నిలిచామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అండగా నిలుస్తుందని అన్నారు. 11న జరిగే ఎన్నికల్లో తమ గుర్తు అయిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని పొనకల్ ప్రజలను కోరారు.

# అభివృద్ధికే పట్టం కట్టండి : ఎమ్మెల్యే బొజ్జు



జన్నారం,డిసెంబర్ 8(వుదయం విలేకరి) అభివృద్ధి చేసే పార్టీకే పట్టం కట్టాలని నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఆయన సోమవారం రోజున మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. కలమడుగు, మురిమడుగు, చింతగూడ, కిష్టాపూర్, మహమ్మదాబాద్, రోటి గూడ, టీజీపల్లి,కామన్ పల్లి గ్రామాల్లో పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గడిచిన రెండేళ్ల కాలంలో ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే పని చేసిందని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని కావున పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరిక



మక్తల్ డిసెంబర్8( వుదయం ప్రతినిధి)మక్తల్ నియోజకవర్గం ఊట్కూర్ మండల కేంద్రంలోని కొల్లూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ మరికొందరు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలోని ఊట్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు విగ్నేశ్వర రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోరం మహేష్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు కొక్కు లింగం, నారాయణరెడ్డి, నాగిరెడ్డి, జనార్దన్ రెడ్డి, మోహన్ రెడ్డి,రాములు,కొక్కు శంకర్, బసిరెడ్డి కొల్లూరు నాయకులు తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేటలో విద్యుత్ ఎస్ ఈ కి సన్మానం



నారాయణపేట టౌన్ డిసెంబర్8( వుదయం ప్రతినిధి)నారాయణపేట జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ నవీన్ కుమార్ కు విద్యుత్ శాఖ కార్యాలయం లో శాలువా కప్పి సన్మానించారు. నూతనంగా వచ్చినటువంటి సూపరిండెంట్ ఇంజనీర్ ని నారాయణపేట ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు , బి. కె. ఎస్ జిల్లా నాయకులు జి.లక్ష్మీకాంత్ , మెప్మా జిల్లా నాయకులు పోలేమన్ గోవిందరాజ్, జలంధర్, సందీప్ కుమార్ అందరు కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరిక



నారాయణపేట టౌన్ డిసెంబర్8( వుదయం ప్రతినిధి)నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీమాజీ సర్పంచ్ కోట్ల జగన్మోహన్ రెడ్డి వర్గం నుండి సోమవారం సీనియర్ నాయకుడు కుక్కలి కనకప్ప బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ముదిరాజ్ కు చెందిన కనకప్ప అతని అనుచరులు బిజెపిలో చేరడంతో బిజెపి కి బలం పెరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు ఆర్.సూర్యకాంత్,గోవిందు,పి.కృష్ణ,అన్వేష్ ,కనకప్ప,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే లో గోల్డ్ మెడల్ సాధించిన కేరళ స్కూల్ విద్యార్థి...



కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) తేదీ 7 12 2025 ఆదివారం జగిత్యాలలో నిర్వహించిన రెండవ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో స్పారింగ్ విభాగంలో కోరుట్ల పట్టణ కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు చెందిన 9వ తరగతి విద్యార్థి అబ్దుల్ ముజీల్ రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారు ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ ప్రిన్సిపాల్ సెలిన్ భారీ విద్యార్థిని అభినందిస్తూ సన్మానించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ మాట్లాడుతూ కరాటే శిక్షణ అనేది నేటి రోజులలో చదువుకునే బాల బాలికల అందరికీ అవసరం అని ఆత్మరక్షణకే కాకుండా శారీరక శిక్షణకు కూడా కరాటే ఉపయోగపడుతుందని కరాటే నేర్చుకోవడం వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ ప్రిన్సిపాల్ సెల్లింగ్ భారీ చైర్మన్ హాది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అష్టాదశ పురాణ ప్రవచనాలు...




కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) సనాతన ధర్మ ప్రచార సమితి కోరుట్ల ఆధ్వర్యంలో అష్టాదశ పురాణ ప్రవచనాల పరంపరలో భాగంగా బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మచే కొనసాగుతున్న శ్రీ విష్ణు మహా పురాణ ప్రవచనం నాలుగవ రోజు సాయంత్రం భక్తి ఆత్మబోధ ఆధ్యాత్మిక శాంతి నిండిన వాతావరణంలో నిర్వహించారు.

గురువు జడభరతుని వృత్తాంతం భక్త ప్రహ్లాద చరిత్ర శ్రీ నార్సింహ స్వామి ఆవిర్భావం గురించి కళ్లకు కట్టినట్లు వివరించడంతో హాజరైన సుమారు 600 మంది భక్తులు గాఢమైన భక్తి భావంతో శ్రవణం చేస్తూ ఆధ్యాత్మిక ప్రసాదాన్ని ఆస్వాదించారు. ప్రహ్లాదుడు చెప్పే సత్యం భక్తి నమకం ధర్మం ఎప్పుడు ఓడవు భగవంతుడు భక్తిని పిలుపు వినడానికి ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటాడు జడబరతుడు నేర్పేది అహంకారపు భావాన్ని వదిలి ఆత్మజ్ఞాన మార్గంలో నడిస్తేనే నిజమైన శాంతి లభిస్తుంది ఇట్టి ఆధ్యాత్మిక జ్ఞానయజ్ఞం డిసెంబర్ 10 వ తేదీ వరకు సాయంత్రం 5 గంటల 30 నిమిషాల నుండి స్థానిక వాసవి కళ్యాణ భవనంలో భవ్యంగా కొనసాగుతుంది భక్తులందరూ కుటుంబ సమేతంగా హాజరై పరమాత్మ అనుగ్రహం పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.

ఈకార్యక్రమంలో నిర్వాహకులు సమితి అధ్యక్షులు మంచాల జగన్ ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ కోశాధికారి రేగుంట రాజారాం పురాణ కమిటీ చైర్మన్ పడగల శ్రీనివాస్ కన్వీనర్ మోటూరి రాజు దొంతుల సుందర వరదరాజన్ కోటగిరి శైలజ గుండేటి బృగు మహర్షి చిదురాల నారాయణ బచ్చు శ్రీనివాస్ మంచాల పద్మ ఓటారి చిన్న రాజన్న అల్లాడి ప్రవీణ్ గంప శివకుమార్ రుద్ర సుధాకర్ కంటాల రవీందర్ కోటగిరి నారాయణ మేడి లక్ష్మీకాంతం బాసెట్టి కిషన్ ఎలిమి నరసింహగుప్త కొత్త వాసు శంకరి అశోక్ ఎనిగందుల శ్రీనివాస్ రాజేశ్వర్ సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం...

- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్




జగిత్యాల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ లో భాగంగా సోమవారం కొడిమ్యాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పరిశీలించి పలు అంశాల మీద ప్రిసైడింగ్ అధికారులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు చాలా కీలకమైనదని ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన కల్పించుకొని విధులను నిర్వర్తించాలన్నారు ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం ఓటర్ లిస్ట్ బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం బ్యాలెట్ బాక్స్ ఎలా సీల్ చేయాలి ఛాలెంజ్ ఓటు టెండర్ ఓటు బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం పిఓ డైరీ నింపడం అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బ్యాక్ సీలింగ్ ఓట్స్ కౌంటింగ్ ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ సర్పంచ్ ఉప సర్పంచ్ నియామక పత్రాలు ఇవ్వడం తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని అందుబాటులో ఉన్న బంధువుల ఇంటికి గాని అభ్యర్థుల ఇంటికి గాని వెళ్లరాదని జిల్లా కలెక్టర్ తెలిపారు పోలింగ్ ముందు రోజు నుండి కౌంటింగ్ వరకు ప్రిసైడింగ్ అధికారుల కార్యాచరణ విధులు బాధ్యత లు తీసుకోవలిసిన జాగ్రత్త లను పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్స్ వివరించారు శిక్షణ జరుగుతున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించి ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తగు సూచనలు చేశారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ కిరణ్ కుమార్ ఎంపీడీఓ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల కోసం ఫ్లాగ్ మార్చ్...

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ...
- ఎన్నికలకు అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలి...




జగిత్యాల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాబితా పూర్ గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా సిఐ సుధాకర్ మాట్లాడుతూ ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఒక ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుతంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు ప్రజలంతా ఎన్నికల సమయంలో పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఇట్టి ఫ్లాగ్ మార్చ్ లో ఎస్ఐ లు ఉమా సాగర్ గీత సుధీర్ రావు రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ మాలల క్రైస్తవ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులుగా ప్రవీణ్...



జగిత్యాల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) భారత జాతీయ మాలల క్రైస్తవ ఐక్య వేదిక జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా ముద్దమల్ల ప్రవీణ్ ను నియమించారు సోమవారం జగిత్యాల లో జాతీయ మాలల ఐక్య వేదిక సమావేశం అధ్యక్షులు మ్యాదరి శ్రీహరి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు హాజరు కాగా ఇదే వేదికగా జాతీయ మాలల క్రైస్తవ ఐక్య వేదిక అధ్యక్షులు గా ముద్దమల్ల ప్రవీణ్ ను నియమించారు అనంతరం మాలల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు శ్రీహరి మాట్లాడుతూ కుల సంఘాల్లో ఐక్యత లేకుంటే మనుగడ సాధించడం కష్టమన్నారు తన నియామకానికి కృషి చేసిన మ్యాదరి శ్రీహరికి రాష్ట్ర నాయకులకు ప్రవీణ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు కుల సంఘ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తానని ప్రవీణ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సాల్మన్ సురేందర్ ప్రసన్న కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# 3 రోజుల ప్యాకేజీ టూర్...




కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) తేదీ 12 12 2025 శుక్రవారం కోరుట్ల డిపో నుండి కర్ణాటక లోని బీదర్ (లక్ష్మీ నర్సింహ స్వామి) గానుగాపూర్ (దత్తాత్రేయ మందిరం) మహారాష్ట్ర లోని కొల్హాపూర్ (మహాలక్ష్మి అమ్మవారి శక్తి పీఠం) పండరీపూర్ (విటోబా రుక్మిణి దేవి మందిరం) తుల్జాపూర్ (తుల్జా భవాని శక్తి పీఠం) బాసర (సరస్వతి దేవి) పుణ్యక్షేత్రాలకు సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుచున్నది ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం రాత్రి అల్పాహారంతో ఒక్కొక్కరికి 4 వేల రూపాయలు మాత్రమే మరిన్ని వివరాలకు కింది నెంబర్లకు ఫోన్ చేసి సీట్లు బుకింగ్ చేసుకోగలరు 94404 85576 9963961503 తేదీ 12 12 2025 శుక్రవారం రోజున రాత్రి బయలుదేరి 15 12 2025 సోమవారం రాత్రి వరకు తిరిగి వచ్చును.

# మోచి సంఘ నూతన కార్యవర్గ ఏర్పాటు...



కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మోచి సంఘంలో ఆదివారం నూతన కార్యవర్గ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు ఇట్టి ఎన్నికల్లో నూతన అధ్యక్షులుగా ఓటరికారి లింగం ఉపాధ్యక్షులుగా కొండ్లేపు సాయి కృష్ణ ప్రధాన కార్యదర్శిగా కొండ్లేపు రాజేంద్ర ప్రసాద్ కోశాధికారి రాచర్ల రవి కుమార్ సహాయ కార్యదర్శి రాచర్ల ప్రసాద్ తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది ఇట్టి ఎన్నికలకు ఎన్నికల అధికారి నారాయణ ఆంజనేయులు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం తో పాటు ఎన్నికల అధికారులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన బ్రాండ్ ఆకాష్ టీవీ ప్రారంభం




కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) ఆకాష్ ఎంటర్ప్రైజేస్ నూతన బ్రాండ్ ఆకాష్ టీవీ ని ఫౌండర్ సంజయ్ భరత్ రెడ్డి ప్రారంభించారు సోమవారం స్థానిక పట్టణ ఝాన్సీరోడ్ లో గల డివికే ఎంటర్ప్రైజేస్ యజమాని ద్యావనపల్లి విజయ్ కుమార్ కార్యాలయంలో ప్రారంభించారు ఈకార్యక్రమంలో సిరిసిల్ల ఆర్మూర్ పట్టణాలకు చెందిన డాక్టర్ జి ప్రభాకర్ డాక్టర్ రాజేందర్ కే సదానందం జి శంకర్ సంస్థ డైరెక్టర్ లు జి శరత్ రెడ్డి జి చైతన్య రెడ్డి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు ఇందూరి నరేష్ గుంటుక సురేష్ గుంటుక ప్రసాద్ శ్రీరామ్ స్వామి చెట్పల్లి లక్ష్మణ్ భైరి మహేష్ ఆశీర్వాదం గొల్లపల్లి మహేష్ మిట్టపల్లి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలన...

- జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్
- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ...



జగిత్యాల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా తేది 8 12 2025 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 గురు అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించిన జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక...




కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక తేదీ 09 12 2025 మంగళవారం మల్లాపూర్ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయంలో ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించబడును ఇట్టి కార్యక్రమంలో వినియోగదారులు విద్యుత్ సంబంధిత సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోబడతాయి కావున మల్లాపూర్ సబ్ డివిజన్ పరిధిలోని మల్లాపూర్ రాఘవపేట్ ఇబ్రహీంపట్నం మేడిపల్లి వెస్ట్ సెక్షన్ ఆఫీస్ పరిధికి చెందిన విద్యుత్ వినియోగదారులు పాల్గొని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార ఫోరం ( సి జి ఆర్ ఎస్) చైర్పర్సన్ ఎరుకల నారాయణ తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ ఉన్నతాధికారులు కూడా పాల్గొంటారు కావున వినియోగదారులు తమ సమస్యలను ప్రత్యక్షంగా వివరించి పరిష్కారానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి...

- జెడ్పి సిఈవో బి గౌతమ్ రెడ్డి



జగిత్యాల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) ఎన్నికల్లో విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జెడ్పి సిఈవో బి గౌతమ్ రెడ్డి అధికారులకు సూచించారు పోలింగ్ ప్రక్రియలో పీవో లు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు సోమవారం రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా జెడ్పి సిఈవో బి గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు అధికారులు చేరుకోవాలని సూచించారు చెక్ లిస్టు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు సీటింగ్ అరెంజ్ మెంట్ సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటరు ఓటు వేయవచ్చని తెలిపారు ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క బ్యాలెట్ పత్రం కూడా బయటకు వెళ్లకూడదన్నారు పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు ఎన్నికలకు అవసరమైన సామాగ్రిని పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించి తిరిగి వాటిని స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చడం వరకు ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత అని వీరికి సహాయ ప్రిసైడింగ్ అధికారులు అవసరమైన చోట సహాయం అందిస్తారని పోలింగ్ స్టేషన్లో జరిగే అన్ని కార్యక్రమాలు వీరి పర్యవేక్షణలోనే జరుగుతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారులు కె రాము పి నరేష్ ఎంపీడీఓ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి...

- జెడ్పి సిఈవో బి గౌతమ్ రెడ్డి



కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలంలో జెడ్పి సిఈవో బి గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్వో లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు ఈ సందర్భంగా జెడ్పి సిఈవో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన అంశమని ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని తెలిపారు ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు గోడ పత్రాలు ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి చిన్న అంశాన్ని అనుమానాలను శిక్షణ లో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని సూచించారు ట్రైనింగ్ హాల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలన్నారు ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటీ సిఈవో పి నరేష్ ఎంపిడివో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ల జారీ వినియోగంపై శిక్షణ



నారాయణపేట డిసెంబర్8( వుదయం ప్రతినిధి)నారాయణ పేట జిల్లాలో మూడో విడత ఎన్నికలు జరిగే మక్తల్, ఊట్కూర్, నర్వ, మాగనూరు, కృష్ణా మండలాలలోని గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ, ఏకగ్రీవ ఎన్నికల ఫలితాలు, పోస్టల్ బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్ జారీ, వినియోగం పై సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు, స్టేజ్-1 స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారులతో శిక్షణ నిర్వహించారు. శిక్షణా కార్యకమాన్ని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యవేక్షించారు. శిక్షణ సందర్భంగా స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ

ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న పొరపాటు కూడా తీవ్రమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున, నామినేషన్ల ఉపసంహరణ, ఏకగ్రీవ ఎన్నికల ఫలితాల వెల్లడి, బ్యాలెట్ పేపర్ల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్ల జారీ, వినియోగం అత్యంత శ్రద్ధతో, పారదర్శకంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. మూడో విడత ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను మంగళవారం మధ్యాహ్నం 3 గంటల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే సింగిల్ నామినేషన్ దాఖలైన వార్డుల, గ్రామ పంచాయతీల ఫలితాలను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎన్ వో సీ ఇచ్చిన తర్వాత ప్రకటించాలని, అలాగే నామినేషన్లు ఉప సంహరణ తర్వాత కూడా ఒకే సర్పంచి అభ్యర్థి బరిలో ఉంటే నామినేషన్లు ఉపసంహరించుకున్న అభ్యర్థులు ఎలాంటి అంగ,ధన బలం ప్రలోభాలు తమపై లేవని ఆయా అభ్యర్థులతో డిక్లరేషన్ తీసుకుని ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి ఏకగ్రీవం చేయాలని, అందుకు కూడా నోడల్, కమిటి మెంబర్లు, జిల్లా ఎన్నికల అధికారి అనుమతి ఇచ్చిన తర్వాతే ప్రకటించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా, గుర్తుల కేటాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి తహశీల్దార్ల కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఒకవేళ సర్పంచి, వార్డుల అభ్యర్థుల స్థానాలు మొత్తం ఏకగ్రీవం అయితే ఉప సర్పంచి ఎన్నిక కూడా అందరూ వార్డు సభ్యులకు సర్టిఫికెట్ ఇవ్వక ముందే చేయాల్సి ఉంటుందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటన తర్వాత ఆర్ వో లు ఇండెంట్ పంపిస్తే జిల్లా కేంద్రం నుంచి పోలింగ్ కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లను ఆయా మండలాల ఎంపీడీవో లు మండల కేంద్రాలకు తీసుకు వస్తారని ఆయన తెలిపారు. ఇక పోస్టల్ బ్యాలెట్ జారీ, వినియోగం గురించి తెలుపుతూ రక్షణ దళాల్లో పనిచేస్తున్న సర్వీస్ ఓటర్ల పోస్టల్ బ్యాలెట్లు తప్పనిసరిగా పంపాలని ఆదేశించారు. అయితే, సర్వీస్ ఓటర్ల జాబితాను ముందుగా సంపాదించి, గ్రామపంచాయతీ వారీగా, వార్డు వారీగా వర్గీకరించాలని నోడల్ అధికారులకు ఆయన సూచించారు. వారి ప్రస్తుత పని స్థలం చిరునామాలను సేకరించి సంబంధిత స్టేజ్-1 కి పంపాలని ఆదేశించారు. ఎన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులు, ప్రివెంటివ్ డిటెన్షన్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్లు జారీ చేయాలంటే ఫామ్ 14 ద్వారా ముందస్తు నమోదు తప్పనిసరి ఆయన స్పష్టం చేశారు. ఈ ఫామ్ -14 సమర్పించిన వారికే పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఎన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులు సులభంగా ఓటు వేయడానికి ప్రతి మండలంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ల జారీ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తగా పనిచేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే ఎన్నికల హ్యాండ్‌బుక్‌ను పూర్తిగా చదివి అనుసరించాలని పునర్ఘాటించారు. ప్రత్యక్షంగా ఓటు వేయలేని వారి ఓటు హక్కును రక్షించే ఈ కీలక ప్రక్రియను ఎటువంటి పొరపాట్లు చేయకుండా నిర్వహించడం ప్రతి అధికారికి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. బరిలో నిలిచిన అభ్యర్థుల కు గుర్తుల కేటాయింపులో తెలుగు అక్షర మాల (ఆల్ఫాబెటికల్) ఆధారంగా కేటాయించాలని, ఈ ప్రక్రియలోనూ ఎలాంటి చిన్న పొరపాటు కూడా జరగకుండా అధికారులు నిశితంగా పర్యవేక్షణ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, ఆయా మండలాల తహసీల్దార్లు, స్టేజ్ 1,2రిటర్నింగ్ అధికారులు, ఇతర ఎలక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సమక్షంలో జిపి ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



నారాయణపేట డిసెంబర్8( వుదయం ప్రతినిధి)గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మూడో విడత ఎన్నికల పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతా లక్ష్మీ సమక్షంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ కొనసాగింది. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 110 గ్రామ పంచాయతీల సర్పంచ్, 994వార్డుల స్థానాలకు, 994 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఆర్డీవో మొగులప్ప, డీపీఓ సుధాకర్ రెడ్డి, డీపీఆర్ ఓ రషీద్ పాల్గొన్నారు.

# ఉంగరం గుర్తుకు ఓటు వేసి మహిపాల్ రెడ్డిని సర్పంచ్ గా గెలిపించండి...

**మహిపాల్ రెడ్డిని ఎంత మెజార్టీతో గెలిపిస్తే అన్ని నిధులు మంజూరు చేస్తాం...**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం జోగిని పల్లి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏలేటి మహిపాల్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఇట్టి ప్రచారానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేశారు ఈనెల 11వ తేదీన జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్థానిక నాయకులు ఏలేటి మహిపాల్ రెడ్డిని గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని కోరుతూ కోరుట్ల నియోజకవర్గ ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ యువకుడు అనునిత్యం ప్రజల కోసమే తపించే వ్యక్తి మహిపాల్ రెడ్డి అని అలాంటి వ్యక్తిని సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాడని ఆయనకు అండగా నేనున్నానని ఆయన ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు మహిపాల్ రెడ్డి ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఎంత మెజార్టీతో గెలిపిస్తే అన్ని నిధులు గ్రామానికి మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న నేతలు పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న తరుణంలో గ్రామస్తుల కోరిక మేరకు ఆలయానికి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు కావున ప్రతి ఒక్కరూ ఈ నెల 11వ తేదీన జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో ఏలేటి మహిపాల్ రెడ్డి ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఇట్టి ఎన్నికల ప్రచారంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఏలేటి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ వార్డు మెంబర్లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో డాక్టర్ చిట్నేని రఘు



కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బదుగు భూమేశ్వర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ బదుగు భూమేశ్వరుని గ్రామ సర్పంచిగా గెలిపిస్తే కేంద్రం ద్వారా అధిక నిధులు మంజూరు చేయించి గ్రామాభివృద్ధికి తోడ్పడతామన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చిట్నేని రఘు తో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ యాదగిరి బాబు రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆలేటి నరేందర్ రెడ్డి కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్ భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# డయల్ యువర్ ఎస్పీ తో బి కే ఎస్ వెంకోబా



నారాయణపేట టౌన్ డిసెంబర్8( వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ ఎస్పీ తో భారతీయ కిసాన్ సాంగ్ గుమ్ముడాల వెంకోబా సోమవారం ఫోన్ ద్వారా పలు సమస్యలను ఎస్పీకి వివరించారు. కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించడంతో మొత్తం 23 మంది ప్రజలు ఫోన్ల ద్వారా ఎస్పీ ని నేరుగా సంప్రదించి, వివిధ సమస్యలు, ఫిర్యాదులు, సలహాలు సూచనలు అందించారు.వచ్చిన కాల్స్ లో ఎక్కువగా భూ తగాదాలకు సంబంధించినవి కాగా టౌన్ లో ట్రాఫిక్ సిగ్నల్స్ సత్యనారాయణ కమాన్ వైపు వెళ్లే రూట్లో సిగ్నల్స్ సమయం పెంచాలని బి కే ఎస్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా జిల్లా ఎస్పీని ఫోన్ ద్వారా సంప్రదించారు. పట్టణంలో గూడ్స్ వాహనాలు రోడ్లపై ఎక్కువ సమయం నిలుపుతున్నారని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సూర్యకాంత్ సైతం ఎస్పీని ఫోన్ ద్వారా వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో నామినేషన్స్ విత్ డ్రా చేసుకోవాలని బయటపెడుతున్నారని పోలీసు రక్షణ కావాలని, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రూట్లో లైటింగ్ లేదు అని, ప్రాపర్టీ దొంగ తనం కేసులలో రికవరీ చేయలేదు అని అట్టి ఫిర్యాదులను ఎస్పీ విని వాటినీ చట్ట ప్రకారం తప్పకుండా పరిష్కరిస్తామని సంబంధిత అధికారులకు స్వయంగా తెలియచేసి, అట్టి సమస్యలను సంబంధిత అధికారులు దర్యాప్తు చేస్తూ వాటిని పరిష్కరిస్తూ ఎస్పీ కార్యాలయానికి రిపోర్టు పంపాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకున్నారు.డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా ప్రజలకు పోలీస్ వ్యవస్థకు మరింత చేరువ అవ్వడానికి అవకాశం కలుగుతోందని, ప్రజల నమ్మకం పెరుగుతోందని ఎస్పీ తెలిపారు.జిల్లా ప్రజలు ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించవచ్చని, పారదర్శకంగా పని చేయడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.

# నేటి విజయ్ దివాస్ ను విజయవంతం చేయండి

**బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి**



నారాయణపేట డిసెంబర్8( వుదయం ప్రతినిధి)నారాయణపేట జిల్లా కేంద్రంలో నేటి విజయ్ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బి. ఆర్. ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి తెలిపారు. విజయ్ దివాస్ సందర్భంగా మంగళవారం ఉదయం 09:45 గంటలకు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించనున్నట్లు ఆయన తెలిపారు. కాగా 10:00 గంటలకు నారాయణపేట పట్టణ కేంద్రం లోని కార్యాలయంలో పార్టీ జండావిష్కరణ, తదుపరి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం, 11:30జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు అన్ని మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ పార్టీ అధ్యక్షకార్యదర్శులు, వార్డు అధ్యక్షకార్యదర్శులు,సీనియర్ నాయకులు హాజరు కావాలని ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన వార్డు మెంబర్ శంకర్



జగిత్యాల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం ధర్మారం గ్రామ ఆరవ వార్డు మెంబర్గా బెడద శంకర్ సుగుణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా సోమవారం జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ వారిని శాలువాతో సత్కరించి అభినందించారు

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన జక్కుల వెంకట్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం ఇంటికి వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఇట్టి పరామర్శలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు మాజీ సర్పంచ్ నక్కల రవీందర్ రెడ్డి తాజా మాజీ ఎంపీటీసీ భూపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల్లో విధులను సమర్థవంతంగా నిర్వహించాలి...

**లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్**




జగిత్యాల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) ఎన్నికల్లో విధులను సమర్థవంతంగా నిర్వహించాలని లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ అధికారులకు సూచించారు పోలింగ్ ప్రక్రియలో పీవోలు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు సోమవారం సారంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు అధికారులు చేరుకోవాలని సూచించారు చెక్ లిస్టు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు సీటింగ్ అరెంజ్ మెంట్ సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటరు ఓటు వేయవచ్చని తెలిపారు ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క బ్యాలెట్ పత్రం కూడా బయటకు వెళ్లకూడదన్నారు పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు ఎన్నికలకు అవసరమైన సామాగ్రిని పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించి తిరిగి వాటిని స్ట్రాంగ్ రూమ్కు చేర్చడం వరకు ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత అని వీరికి సహాయ ప్రిసైడింగ్ అధికారులు అవసరమైన చోట సహాయం అందిస్తారని పోలింగ్ స్టేషన్లో జరిగే అన్ని కార్యక్రమాలు వీరి పర్యవేక్షణలోనే జరుగుతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి రవి కుమార్ ఎంపీడీఓ సలీం తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

♦ **టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**

**పెద్దవంగర ,డిసెంబర్ 8 (వుదయం ప్రతినిధి):**




పంచాయతీ ఎన్నికలలో భాగంగా సోమవారం మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి. పెద్దవంగర, ఉప్పర గూడెం ,అవుతాపురం,పోచంపల్లి, గంట్లకుంట,కాన్వాయ్ గూడెం, రాజమాన్సింగ్ తండా, పడమటి తండా, కొరిపల్లి గ్రామపంచాయతీలలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు.టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామం అభివృద్ధి చెందాలంటే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి పని చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని పేర్కొన్నారు. ప్రజల మద్దతు కాంగ్రెస్ కి భారీగా పెరుగుతోందని , ఈసారి గ్రామాలన్నీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతాయని వారు నమ్మకం వ్యక్తం చేశారు.మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధిలో వెనుకబడిన అంశాలు చాలా ఉన్నాయి. సర్పంచ్ స్థాయిలో బలోపేతమైన నాయకత్వం అవసరం. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ఈ సమస్యలన్నింటినీ ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు మేము కృషి చేస్తామని స్పష్టం చేశారు.మండలంలో టీపీసీకి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పర్యటన తో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. గ్రామాల్లో ప్రజలు గణనీయంగా పాల్గొనడం , పార్టీ అభ్యర్థులపై చర్చలు జరగడం , పెద్దవంగర మండలంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం నెలకొన్నట్లు స్థానిక ప్రజలు, కార్యకర్తలు తెలిపారు.

## ఇరుముడి మహోత్సవంలో పాల్గొన్న రజాక్



**భద్రాద్రి కొత్తగూడెం, (వుదయం ప్రతినిధి);**

అయ్యప్ప స్వాముల మండల పూజలు ముగించుకొని సోమవారం నిర్వహించిన ఇరుముడి మహోత్సవంలో ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండి.రజాక్ పాల్గొన్నారు. రుద్రంపూర్ రామాలయం ఆవరణంలో జక్కుల సత్తి స్వామి గురు స్వామి సంపత్ స్వామి శ్రీను స్వామి నిర్వహించిన ఇరుముడి మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. లక్ష్మణ్ స్వామి రాజశేఖర్ స్వామి కొంపెల్లి స్వామి శంకర్ మల్లికార్జున్ సిడి రమేష్ తొగరు రవి స్వాములు తమ దీక్షను విరమించి శబరిమల యాత్రకు బయలుదేరారు. అయ్యప్ప మాల ధారణ స్వాములను కలిశారు. 41 రోజులపాటు అక్కుర్తి దీక్షతో స్వామివారి సేవలో నిమగ్నమై నియమనిష్టలతో దీక్షను పూర్తి చేయడం సాధారణమైన విషయం కాదని అన్నారు.ఏ తలంపుతూ ఆకుంటిత దీక్ష చేపట్టారు అది సఫలం కావాలని ఆకాంక్షించారు.

## మిల్లెట్ ఆహార పదార్థాల స్టాలును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 08 (వుదయం జిల్లా ప్రతినిధి):**




ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెల్పూర్ మిల్లెట్ ఆహార పదార్థాల స్టాలును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా స్టాల్ నిర్వహకులు ఉమాదేవి, లావణ్యలను ఆహార పదార్థాలు విక్రయాలు ప్రస్తుత స్థితి, వినియోగదారుల స్పందన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లెట్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో, ఉత్పత్తి నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, వ్యాపార అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.స్వచ్ఛమైన ఆహారం ఆరోగ్యకర జీవనం లక్ష్యంగా మిల్లెట్ ఉత్పత్తులను మరింత మందికి చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి):**



మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు అన్నారు మహాదేవపూర్ మండలంలోని బెగ్లూర్ గ్రామంలో సోమవారం మల్లికార్జున స్వామి బోనాల జాతర ఘనంగా నిర్వహించగా ఈ బోనాల జాతరలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం జాతరకు వచ్చిన భక్తులతో ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల బాగోగులు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ చివరి వారంలో బెంగళూరు గ్రామంలో మల్లికార్జున స్వామి జాతర జరుగుతుందని ప్రతి సంవత్సరం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం జరుగుతుందని అన్నారు స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కం అశోక్, పోలుమండయ్య, తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అండగా ఉంటా...ఆదరించండి



♦ **స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గారె సహేంద్ర భిక్షపతి**

**రాయపర్తి, డిసెంబర్ 8 (వుదయం ప్రతినిధి):**

గ్రామ అభివృద్ధికి కట్టుబడి, ప్రతి ఇంటి సమస్య తెలుసుకొని పరిష్కారం కోసం పని చేసే వ్యక్తులను సర్పంచ్గా ఎన్నుకోవాలి. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది. పార్టీలు కాదు ప్రజల మధ్య ఉంటూ నేనున్నాను అనే వ్యక్తులను ఆదరించాల్సి సమయం ఇది. పార్టీ అండ దండ లేకున్నా ప్రజల మధ్య ఉంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గారె సహేంద్రభిక్షపతిదూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గారె సహేంద్ర భిక్షపతి మాట్లాడుతూ పదవి ఆశించి పోటీ చేయడం లేదు కానీ పదవీ ఉంటే ఇంకా ఎక్కువగా ప్రజలకు సేవ చేయవచ్చనే ఆలోచనతో సర్పంచ్ బరిలో నిలుస్తున్నా. గ్రామ ప్రజల ఆశయాలనుగుణంగా, గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వస్తున్నా గ్రామస్తులు ఫుట్ బాల్ గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే ఎల్లవేళల అందుబాటులో ఉంటానని హామీ ఇస్తున్నారు. గతంలో సర్పంచ్, ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల మెజరీతో ఓడిపోయిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గారె సహేంద్ర భిక్షపతికి ప్రజలు పట్టం కట్టే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

## క్లాస్ మెంట్ కుటుంబానికి క్లాస్మేట్స్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం



♦ **2003 -2004 సంవత్సరం పదో తరగతి క్లాస్మేట్స్.**

**ఖానాపురం, డిసెంబర్ 8 వుదయం ప్రతినిధి.**

మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన నారగాని సతీష్ అనారోగ్యంతో ఇటీవలె మృతిచెందగా మృతిని పదవ తరగతి 200320 04 సంవత్సరం క్లాస్మేట్స్ మృతుని చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతుని కుమార్తె పేరు మీద లక్ష రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసి మృతుని కుటుంబానికి బాండును తోటి క్లాస్మేట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతుని క్లాస్మేట్స్ రాజశేఖర్, క్రాంతికుమార్, రాజన్న, కిరణ్, సయ్యద్, అనిల్, రవి, సునీల్ తోపాటు 30 మంది క్లాస్మేట్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిక



♦ **సొసైటీ పిఐసి చైర్మన్ రామస్వామినాయక్**

**ఖానాపురం, డిసెంబర్ 8 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని చిలుకమ్మనగరలో గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో సొసైటీ పిఐసి చైర్మన్ గూగులోతు రామస్వామినాయక ఆధ్వర్యంలో చేరి గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ పిఐసి చైర్మన్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సంచిత స్థానం కల్పిస్తామని తెలిపారు బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు ఇస్లావత్ వెంకన్న, ఇస్లావత్ విజయ, గాజు ఐలు, గాజు లక్ష్మి, జాటోత్ వెంకన్న, జాటోత్ నీలా తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ధరావత్ రాజు నాయక్, బాధరబోయిన నరేష్, వంగ సుమన్ , పాలిత్య రాజు, కుసునోత్ మురళి నాయక్, రమణయ్య, మోకాళ్ళ